# Awareness Programme on
# 'Road Safety'
## (In association with Eenadu-ETV)
## 30th January, 2021
## Organized by: NSS Units

## Report

On account of National Road Safety month KBN College along with Eenadu, ETV has organized an Awareness programme on 'Road Safety' in College campus on 30th January, 2021. Sri R. Ramachandra Rao, ACP, Traffic-I was the Chief Guest. In this speech, he opinioned youth as the backbone to the nation, if something happens to this youth if the national that loses its future. Hence, he suggested the students to observe safety rules and helps parents live happily back home. Majority of the accidents are due to cross traffic rules. If one observes traffic signal we can prevent more number of accidents. Finally, he advised students to Google so that they gain good information and awareness on road safety. Principal E. Vara Prasad, I Twon Traffic Sector-I C.I MD. Umar also advised students to be aware of traffic rules. NSS Coordinators Sri J. Panduranga Rao, Ms. G. Geetha Pavani and Sri D. Pavan Kumar, Phyasical Director Sri D. Hema Chandra Rao and good number of students participated in this programme.




Traffic Rules & Regulations by Sri R. Ramachandra Rao, ACP, Traffic-I



Students at the Programme







Sri M. Sudhakar, CI, Reffic-I, sector-I addressing the students

Talk by Sri E. Vara Prasad, Principal

epaper.eenadu.net

# ఉల్లంఘనలకు పాల్పడకు.. శోకం మిగల్చకు!

## అవగాహన సదస్సులో ఏసీపీ రామచంద్రరావు పిలుపు

చిట్టినగర్, న్యూస్‌టుడే

ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించవద్దని, కుటుంబ సభ్యులకు శోకాన్ని మిగల్చ వద్దని ట్రాఫిక్-1 ఏసీపీ ఆర్. రామచంద్రరావు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో.. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా 'ఈనాడు-ఈటీవీ-కేబీఎన్ కళాశాల' సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు' శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక అని, అలాంటి యువతకు జరగరాని నష్టం వాటిల్లితే దేశానికే తీరని నష్టమన్నారు. ఎక్కువ మంది యువకులు వాహనాలను అతి వేగంగా నడుపుతూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తును కోరుకుంటారని, అందకు తగిన విధంగా విద్యార్థులు నడుచుకుని ఉన్నతికి ఎదగాలని సూచించారు. రోడ్డుపైకి వచ్చినప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించినప్పుడే తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకుంటారని అన్నారు. ప్రతి విద్యార్థి చేతిలో చరవాణిలు ఉంటాయని.. మోటారు వాహనాల చట్టం గురించి గూగుల్‌లో వెతికితే పూర్తి వివరాలు వస్తాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

### శిరస్త్రాణం ధరించకపోవడం వల్లే ప్రాణాలు పోతున్నాయి

కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ ఎం.డి.ఉమర్, వన్‌ట్రాఫిక్ సెక్టార్-1 సీఐ ఎం.సుధాకర్‌లు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నతికి చేరుకోవాలనే సంకల్పంతో తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివిస్తున్నారని, వారి కలను సాకారం చేసే దిశగా ప్రతి ఒక్క విద్యార్థి నడుచుకోవాలని సూచించారు.





మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ రామచంద్రరావు, సీఐలు ఉమర్, సుధాకర్, ప్రిన్సిపల్ వరప్రసాద్.. హాజరైన విద్యార్థులు

### సదస్సుతో అవగాహన వచ్చింది

– బత్తుల ఆదిబాబు, బీసీఏ విద్యార్థి



యుక్త వయస్సులో ఉన్న తాము ఎలాంటి సాహసానికైనా వెనుకాడం. చేతికి బైక్ దొరికితే చాలు రయ్ రయ్ మంటూ దూకిస్తాం. సహజంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించం. అలాంటిది ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భవిష్యత్తుకు, కుటుంబ సభ్యులకు జరిగే నష్టాన్ని ఈ సదస్సు ద్వారా పూర్తిగా అవగాహన పెరిగింది. తప్పక నిబంధనలు పాటించే విధంగా నడుచుకుంటాం.

### ప్రమాదాల నివారణకు కృషి ...

– జక్కపు గాయత్రి, బీసీఏ విద్యార్థిని



రోడ్డు భద్రతా సూచికలు, నింబంధనలు తుంగలో తొక్కి నడుచుకుంటే జరిగే అనర్థాలు పోలీసు అధికారులు చెప్పారు. తోటివారికి, తెలిసిన వారికి ఈవిషయాలు చెబుతా. ప్రమాదాలు జరగకుండా తమ వంతు కృషి చేస్తాం. ఈ సదస్సుతో మాలో ట్రాఫిక్‌పై మంచిగా ఆలోచించే శక్తి పెరిగింది.

లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదనే ప్రాథమిక సూత్రాన్ని విధిగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వాహనంతో రోడ్డుపైకి వచ్చినప్పుడు పోలీసులను చూసి వెనక్కి తిరిగి వేగంగా వెనుదిరిగి ప్రమాదాలకు గురికావద్దన్నారు. ప్రజల భవిత కోసమే మరొకసారి నిబంధనలు ఉల్లంఘించకుండా ఉంటారనే భావనతోనే జరిమానాలు విధిస్తున్నామని అంతమాత్రాన పోలీసులను శత్రువులుగా చూడవద్దని అన్నారు. శిరస్త్రాణం ధరించకపోవడం వల్ల 90 శాతం ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు పోతున్నాయని వివరించారు.. ఎంతో భవిష్యత్తు ఉన్న యువత బాధ్యతగా నడుచుకోవాలని చెప్పారు.

### విద్యార్థులు బాధ్యతతో నడుచుకోవాలి

కళాశాల ప్రిన్సిపల్ ఈ.వరప్రసాద్ మాట్లాడుతూ చదువుకుంటున్న మనం విజ్ఞాన వంతులమని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా వివేకంతో బాధ్యతగా నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అర్హత ఉన్న ప్రతి విద్యార్థి లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు. వన్‌వేలో రాకూడదని, ఓవర్ టేక్ చేయకూడదని, రోడ్డు భద్రతా సూచికలపై అవగాహనతో నడుచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు జే.పాండురంగారావు, గీతా పావని, పవన్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ హేమచంద్రరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 31/01/2021 EditionName : ANDHRA PRADESH( AMARAVATI. ) PageNo :